సంపుటి: 1 | సంచిక: 219 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in గురువారం, 09 మార్చి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# కవితకు ఈడీ నోటీసులు



## నేడు హాజరుకావాలని ఆదేశం..
## 15వ తేదీన వస్తానన్న కవిత

- చివరకు 11వ తేదీన రమన్న ఈడీ.. వస్తానన్న కవిత
- బుధవారమే ఢిల్లీకి చేరుకున్న కవిత
- రేపు జంతర్ మంతర్ వద్ద కవిత దీక్ష
- సీఎం కేసీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడిన కవిత

హైదరాబాద్,మార్చి 8(యదార్థవాది): ఢిల్లీబయలుదేరి వెళ్లే ముందు ప్రగతి భవన్ వెళ్లని ఎమ్మెల్సీ కవిత.. తండ్రి, సీఎం కేసీఆర్‌తో ఫోన్‌లో మంతనాలు జరిపారు. తండ్రి ఇచ్చిన ధైర్యంతోనే ఆమె ఢిల్లీకి బయలుదేరినట్లు సమాచారం. ఈ సందర్భంగా బిడ్డకు.. ధైర్యం చెప్పారని తెలుస్తోంది. అనుకున్న ప్రకారం ముందుకు వెళ్లు.. నీ కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం కొనసాగించు అని కెసిఆర్ స్పష్టం చేశారనిచెబుతున్నారు. తండ్రి చెప్పిన మాటలతోనే.. అప్పటికప్పుడు కవిత ఢిల్లీబయలుదేరి వెళ్లినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ మొత్తం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బీజేపీ అకృత్యాలపై న్యాయపరంగా పోరాటం కొనసాగించాలని.. అందుకు అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారని సమాచారం. విచారణ వాయిదా వేయాలంటూ రాసిన లేఖపై.. ఈడీ ఎలా స్పందిస్తుంది.. ఎలాంటి సమాధానం ఇస్తుంది అనేది వేచి చూద్దామని.. వారి సమాధానం ఆధారంగా స్పందించాల్సిన తీరుపై చర్చిద్దామని కేసీఆర్ ధైర్యం చెప్పారని ప్రచారం సాగుతోంది. మార్చి 10వ తేదీ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మహిళా రిజర్వేషన్ బిల్లుపై కవిత దీక్ష చేయనున్నారు. ఈడీ విచారణకు రావాల్సిందే అని మళ్లీ స్పష్టం చేస్తే మాత్రం.. పరిణామాలు ఎలా ఉంటాయి.. కవిత ఎలా స్పందిస్తుంది.. కేసీఆర్ యాక్షన్ ప్లాన్ ఎలా ఉంటుంది అనేది ఆసక్తిగా మారింది. దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీలిక్కర్ స్కామ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడీ నుంచి నోటీసులు అందాయి. దీంతో ఒక్కసారిగా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యింది. 9న రావాలని నోటీసులో ఈడీ పేర్కొనగా.. 15న వస్తానని అధికారులకు కవిత లేఖ రాశారు. అయితే.. మిగతా 2లో..



## కవిత అరెస్ట్ ఖాయం
### కెఏ పాల్ జోస్యం

హైదరాబాద్,మార్చి8(యదార్థవాది):ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ నోటీసులు అందుకున్న ఎమ్మెల్సీ కవితపై.. ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆమె అరెస్ట్ పై జోస్యం చెప్పారు. ఈడీ నోటీసులు అందుకు కవిత ఢిల్లీలో విచారణకు హాజరవుతారని రెండు రోజులు విచారిస్తారని మిగతా 2లో..



## మహిళలకు బీఆర్ఎస్ నేతల వేధింపులు

- తెలంగాణలో కేసీఆర్ బిడ్డకు మాత్రమే రక్షణ
- ట్యాంక్‌బండ్‌పై రాణీరుద్రమ, చాకలి ఐలమ్మకు నివాళి
- షర్మిలను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,మార్చి8(యదార్థవాది) కెసిఆర్ బంగారు తెలంగాణలో ఆయన కూతురు, ఎమ్మెల్సీ అయిన ఒకే ఒక్క మహిళకు రక్షణ ఉందని సీఎం కేసీఆర్ బిడ్డకే భద్రత ఉందని, మిగతా వారికి రక్షణ లేదని.. వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ ముసుగులో లిక్కర్‌స్కామ్‌కు పాల్పడిరదని ఆరోపించారు. మహిళల మీద ఎంతో ప్రేమ ఉన్నట్లు మహిళా రిజర్వేషన్ల కోసం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో కవితకు తప్ప ఎవరికీ భద్రత లేదన్నారు. విచ్చలవిడి మద్యం వల్లే రాష్ట్రంలో మహిళలపై దాడులు జరుగుతున్నాయని, దీనిపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ కవిత అడ్డదై ఉండి సిగ్గులేకుండా లిక్కర్ స్కాం చేశారని మండిపడ్డారు. బతుకమ్మ ముసుగులో కవిత లిక్కర్ స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. మహిళా దినోత్సవం సందర్భంగా వైఎస్ షర్మిల హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై రాణి రుద్రమ, చాకలి ఐలమ్మ విగ్రహాలకు నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులకు నిరసనగా ట్యాంక్‌బండ్ రోడ్డుపై దీక్షకు దిగారు. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. అక్కడ దీక్షకు అనుమతి లేదని చెప్పిన పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి మిగతా 2లో..



2లో..

## నేటి నుంచి భారత్ లో ఆస్ట్రేలియా ప్రధాని పర్యటన

- 11 వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు పర్యటించనున్న ఆస్ట్రేలియా బృందం
- పలు ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు
- అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీలో పర్యటనలు

## కవితకు నోటీసులపై అతి ఎందుకు..

- కేసీఆర్ కుటుంబమే తెలంగాణ సమాజమా
- కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చర్చిద్దాం రండి
- కేసీఆర్ కుటుంబంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు



2లో..



## ప్రతీకారేచ్ఛతో పాక్ వ్యాఖ్యలు

### ఐరాసలో బిలావల్ భుట్టో వ్యాఖ్యలను తిప్పికొట్టిన భారత ప్రతినిధి

న్యూయార్క్,మార్చి 8(యదార్థవాది) ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారి చేసిన వ్యాఖ్యలను ఇండియా ఖండిరచింది. ఆ వ్యాఖ్యలు విలువలేనివని, మలినమైన, తప్పుడు ప్రచారం పట్ల స్పందించడం కూడా వ్యర్థమని ఇండియా పేర్కొన్నది. యూఎన్‌లోని భారత అంబాసిడర్ రుచిర కాంబోజ్ ఈ అంశంపై స్పందిస్తూ.. పాక్ మంత్రి ఇచ్చిన ప్రకటనను తప్పు పట్టారు. ఆ ఆరోపణలు నిరాధారమైనవని, రాజకీయ ప్రతీకారేచ్ఛతో ఆ వ్యాఖ్యలు చేసినట్లు కాంబోజ్ మిగతా 2లో..



2లో..

## లైంగిక వేధింపులను జన్మ హక్కుగా భావించిన తండ్రి

- సొంత తండ్రే లైంగికంగా వేధించాడు
- ఈ విషయం చెప్పుకోవడానికి సిగ్గుపడడం లేదు
- మహిళలు శక్తివంతంగా ఎదగాలన్నదే ఆశ
- నటి, మహిళా కమిషన్ మెంబర్ ఖుష్బూ

## తెలంగాణ లాంటి అభివృద్ధి దేశంలో ఎక్కడ లేదు

- ఆదానీ అంబానీ లాంటి వారికే ప్రియమైన ప్రధాని
- మహిళలకు 1550 కోట్ల రూపాయల రుణాలు
- దేశంలో అవార్డులు అన్నీ మన పల్లెలకే వస్తున్నాయి
- తొర్రూరు సభలో మంత్రి కెటిఆర్ వెల్లడి



మహబూబాబాద్,మార్చి8(యదార్థవాది) : మోదీ ప్రియమైన ప్రధాని కాదని..పిరమైన ప్రధాని అంటూ మోడీపై మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ప్రధాని మోదీ అదానికి దోచిపెడుతున్నారని ఆరోపించారు. తమతో పాటే అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఏవర్గానికి ఏం చేసిందని ప్రశ్నించారు. తొర్రూరులో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడరు. అక్రమ సంపాదనతో ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మతపరమైన మంటలు పెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రియమైన ప్రధాని కాదు, పిరమైన ప్రధాని అని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యుత్ కోతలు లేవన్నారు. 1550 కోట్ల రూపాయలను మహిళా రుణాలను ఇస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గొప్ప కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు. అందుకే మన రాష్ట్రానికి అవార్డులు వస్తున్నాయని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నాడు మిగతా 2లో..



## ఇక తెలంగాణలో 'ఆరోగ్య మహిళ'

- కరీంనగగర్‌లో లాంచనంగా ప్రారంభించిన మంత్రులు తన్నీరూ హరీష్ రావు, గంగుల కమలాకర్
- అంతర్జాతీయ మహిళా దినోత్సవ కానుక
- మహిళాల కోసమే ఆరోగ్య మహిళా.. మంత్రులు హరీష్ రావు, గంగుల

2లో..



కోరుకొండ, మార్చి 8 (యదార్థవాది): ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓపెన్నిధిగా మారిందని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం ప్రకాశం నగర్ ఎమ్మెల్యే కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 13 లక్షల 57 వేల రూపాయల చెక్కులను 14 మంది లబ్ధిదారులకు ఆయన చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ అనేక మంది పేద ప్రజలు డబ్బులు లేక ఆసుపత్రుల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారని అటువంటి వారిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేద ప్రజల ప్రాణాలను కాపాడుతుందన్నారు. ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అందులో భాగంగానే ఆరోగ్యశ్రీకి పునర్వైభవం తీసుకు వచ్చి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు .నియోజకవర్గంలోనే పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి బాసటగా నిలిచింది అని అన్నారు.

## నరసన్న హుండీ లెక్కింపు



కోరుకొండ, మార్చి 8 (యదార్థవాది): కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి హుండీలు బుధవారం లెక్కించడం జరిగింది. ఐదు రోజులకు సంబంధించిన వివిధ రూపాలలో వచ్చిన ఆదాయం లెక్కించగా, 23 లక్షల 77 వేల రూపాయల ఆదాయం వచ్చినట్టు తెలిపారు. హుండీలు ద్వారా 12,71, 109, రూపాయలు, ఇతర వనరులు కళ్యాణాలు, కట్న కానుకలు, దర్శనాలు, లడ్డు ప్రసాద్ ద్వారా 12 లక్షల 71 మొత్తం 23 లక్షల 77 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యలను పరిష్కరించండి

### జలమండలి అధికారులతో కాలేరు సమీక్షా సమావేశం



గోల్నాక, మార్చ్ 8 (యదార్థవాది) గోల్నాక క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి శాఖకు సంబంధించిన పనుల పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్ పేట నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో సమస్యాత్మకంగా మారిన పనులను వేగంగా చేపట్టిపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాను పర్యటించిన బాగ్ అంబర్ పేట డివిజన్ డీడీ కాలనీలోని సత్యసాయి స్కూల్ లైన్లో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే గోల్నాకలోని ఎస్సీ హాస్టల్ లైన్లో పెండింగులో ఉన్న పనులను, అదే విధంగా నియోజకవర్గం లోని ఐదు డివిజన్లలో పెండింగులో ఉన్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ శ్రీకృష్ణ, జనరల్ మేనేజర్ రామకృష్ణ, డీజీఎం విష్ణువర్ధన్, ఏఈలు రోహిత్, మాజీద్, శాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూల్లో.. ఘనంగా మహిళా దినోత్సవం



డోర్నకల్, మార్చి 8 (యదార్థవాది): మండల కేంద్రంలోని బ్రిలియంట్ హైస్కూల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను ఘనంగానిర్వహించుకోవడం. ఈ కార్యక్రమంలోభాగంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉపాధ్యాయనీయులకు పాఠశాల కరస్పాండెంట్ వి.అప్పారావు పాఠశాల ప్రిన్సిపల్అఫ్సర్ బేగం మహిళా ఉపాధ్యాయులనుసత్కరించి, చిరుకానుకలను బహుకరించారు. అంతేకాకుండా పాఠశాలలో 10 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నమహిళలకు,అదేవిధంగాపాఠశాలలోవిధులు నిర్వహించిన ఆయాలకు చిరుకానుకలతోసత్కరించడంజరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ వి అప్పారావు ప్రిన్సిపల్ అఫ్సర్ బేగం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ పాల్గొనడం జరిగింది.



బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సిఐ భాస్కర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహిళలందరికీ సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

-బాలనగర్, మార్చ్ 8 (యదార్థవాది)



## ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అంజయ్య

### షాద్ నగర్ కమ్మ మహిళా సేవ సమితి

షాద్ నగర్ది, ఫిబ్రవరి 8 (యదార్థవాది): కమ్మ మహిళా సేవ సమితి షాద్ నగర్ నియోజకవర్గంలోని శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో కమ్మ మహిళ సేవాసమితి అద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కేక్ కట్ చేసి మహిళలందరికీ మహిళా దినోత్సవ శభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా తెలంగాణ సర్కార్ ఎంతో కృషి చేస్తుందని, ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా రాణిస్తున్నారని అన్నారు. మారుతున్న కాలాన్ని అనుగుణంగా అటు రాజకీయాల్లో ఇటు ఉద్యోగాలలో, స్వయం ఉపాధిలో పురుషులకు దీటుగా రాణిస్తూ తోటి మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.అనంతరం కమ్మ మహిళా సేవా సమితి వారు ఎమ్మెల్యే చేతుల మీద మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ వైస్ చైర్మన్ ఎం ఎస్ నటరాజ్, పాతూరి వెంకట రావు, కార్మిక నేత పినపాక ప్రభాకర్, మహిళా సభ్యులు పాతూరి ఇంద్రాదేవి, పాతూరి హైమావతి, పినపాక మంగా దేవి, నువ్వుల రమాదేవి, వట్టికూటి విజయ లక్ష్మి, కుకుట్ల సుజాత,పాతూరి ఉదయ్, అంజనీ, వాని, ఉమ, పాతూరి లక్కీ నాగ లక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్స్ ప్రేమలత, కృష్ణవేణి, మహేశ్వరి, సరిత, పావని, లతాశ్రీ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

### స్కానింగ్ కేంద్రం ఏర్పాటును ప్రారంభించిన మేయర్ డాక్టర్ శిరీష



తిరుపతి, మార్చి 08 (యదార్థవాది): నగరంలో పాత మెటర్నిటీ ఆసుపత్రి రోడ్డులోని రాజన్న పార్కు సమీపంలో నూతనంగా ఏర్పాటైన మహిళలు మరియు మహిళలు కోసం ప్రత్యేకమైన స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష ముఖ్యఅతిథిగా హాజరై స్కానింగ్ సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున స్కానింగ్ సెంటర్ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. తిరుపతి నగరంలో మహిళలు, గర్భిణుల కోసం ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం స్కానింగ్ సెంటర్ అధినేత డాక్టర్ (ఎక్స్ మేజర్) సాయికృష్ణ మాట్లాడుతూ మహిళలు, గర్భిణుల కోసం ఆధ్యాత్మిక నగరంలో ప్రత్యేకంగా స్కానింగ్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కేంద్రంలో అత్యాధునిక పరికరాలు ఏర్పాటు చేశామని అత్యంత అనుభవమున్న డాక్టర్, సిబ్బందిని నియమించుకున్నట్లు తెలిపారు. యుక్తవయస్సులోని ఆడపిల్లల ఆరోగ్య సమస్యలు, పీసీఓఎస్, ఓబేసిటీ, ఇన్ఫెర్టిలిటీ, ప్రీప్రెగ్నెన్సీ స్కానింగ్, ప్రెగ్నెన్సీ స్కానింగ్ ఫీటల్ ఇమేజింగ్, ఫీటల్ ఇంటర్వెన్షన్స్-సివిఎస్ సాంప్లింగ్, ఆమ్నియోసెంటసిస్, ఫీటల్ రిడక్షన్ ప్రొసీజర్లు, మేమోగ్రఫీ స్క్రీనింగ్, డయాగ్నోస్టిక్ & బయాప్సి, ఎక్స్‌రే-వెల్ ఉమెన్ స్క్రీనింగ్ పూర్తి శారీరక చెకప్‌లు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని తిరుపతి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నందినికి సన్మానం

- చట్టసభల్లో...
- 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



మధిర, మార్చి 8 (యదార్థవాది) చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని డిమాండ్ చేశారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్,మధిర సేవా సమితి, యూత్ కాంగ్రెస్,ముస్లిం మైనార్టీ సెల్,తదితరుల ఆధ్వర్యంలో మల్లు నందినిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నందిని మాట్లాడుతూ,ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలోనే సంతోషంగా ఉన్నారని ఆమె అన్నారు.మహిళలు చట్టసభలోకి రావాలంటే తప్పనిసరిగా 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో ప్రజలకు భద్రత లేదన్నారు.అనంతరం మహిళలందరికీ మల్లు నందిని అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా, మాజీ కౌన్సిలర్ కోన సుచరిత, ధని కుమార్,దారా బాలరాజు, పులిబండ్ల చిట్టిబాబు, తూమాటి నవీన్ రెడ్డి,షేక్ జహంగీర్,ఎర్రా లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, పారుపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ.. ఆడ బిడ్డకు వరం

### “మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, మార్చి 8 (యదార్థవాది): అరోగ్య మహిళ పథకం మహిళలకు వరంలాంటిదని, మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తున్న ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా మరో గొప్ప వరాన్ని అందించిందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ఆరోగ్య మహిళ అనే మంచి కార్యక్రమాన్ని రూపొందించిందని మంత్రి అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మహిళల ఆరోగ్యంకై మెరుగైన పరీక్షల కోసం రేడియాలజీ యూనిట్,మమోగ్రామ్ ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం మహిళలకు 57 రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా ఇస్తారన్నారు. అవసరమైతే ఇతర దవాఖానలకు రెఫర్ చేస్తారన్నారు. పరీక్షల అనంతరం ఆరోగ్య మహిళ యాప్‌లో వివరాలు నమోదు చేసి ప్రతి పేషంట్‌కు తన ఆరోగ్య పరిస్థితి, వైద్యం వివరాలతో కూడిన కేస్ షీట్ అందజేసి పరీక్షలు పూర్తయ్యాక మెరుగైన వైద్యసేవలు అవసరమని భావిస్తే ఇతర దవాఖానలకు రిఫర్ చేస్ అవకాశం ఉందన్నారు. అక్కడ వారికి మెరుగైన వైద్య సాయం అందిస్తారన్నారు.మెరుగైన సేవలతో విశేష ఆదరణ ప్రభుత్వ దవాఖానలు సరికొత్తగా మారాయని, స్వరాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్‌కు దీటుగా వసతులు కల్పించింది.మెరుగైన వైద్యసేవలు అందిస్తుండడం, నాణ్యమైన మందులు అందిస్తుండడంతోనే ప్రజాదరణ .ఈ కార్యక్రమంలో ఏమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా కలెక్టర్ గౌతమ్, నగర మేయర్ నీరజ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత, సుడ ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి పెద్దపీట

### మహిళా దినోత్సవ వేడుకల్లో శాంతా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీహిత




మహబూబ్ నగర్, మార్చి 8 (యదార్థవాది): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని శాంతా నారాయణ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీహిత తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మహిళా సీనియర్ సిటిజన్స్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడాతు తెలంగాణ ప్రభుత్వం మహిళా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంతో సహకారం అందిస్తున్నదని వారంతా స్వశక్తితో ఎదిగి సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో కృషి జరుగుతోందని ఆమె తెలిపారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలతో పాటు కెసిఆర్ కిట్ ఎంతో ప్రత్యేకమైన కార్యక్రమాలని అని అన్నారు. బాలికల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకొని అనేకమంది జీవితంలో స్థిరపడుతున్నారని శ్రీహిత తెలిపారు. బాలికల విద్య పట్ల తల్లిదండ్రులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వారు జీవితంలో రాణించేందుకు అండగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఎం పుష్పవతి, బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉమామహేశ్వరి, డాక్టర్ అనిత డాక్టర్ జయశ్రీ, మెనుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

-బోడుప్పల్, మార్చి 8 (యదార్థవాది)

## ఆడబిడ్డను అదృష్టంగా భావించాలి

### బిజెపి పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత



తాండూరు, మార్చి 8 (యదార్థవాది): ఆడబిడ్డలను భారంగా కాకుండా అదృష్టంగా భావించాలని బిజెపి పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహు శ్రీలత వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.మహిళలకు ఉచితంగా సేవలు అందిస్తున్న వారికి, శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషులకు దీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుత సమాజంలో ఇంకా లింగవివక్షత చూపటంసరికాదన్నారు.మహిళలకు సమాజంలో చేయూతనందించి సమానత్వంపంచాలని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శియు.రమేష్,జిల్లామహిళా మోర్చాప్రధాన కార్యదర్శి సుజాత,పట్టణఅధ్యక్షురాలుఉమాదేవి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను సత్కరించిన డి సి ఎం ఎస్ చైర్మన్



విజయనగరం, మార్చి 8 (యదార్థవాది): విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నాడు కోట వద్ద గల బ్లడ్ బ్యాంకులో వివిధ రంగాల్లో సేవలు అందించిన మహిళలకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీసీఎంఎస్ చైర్మన్ డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ మహిళలు ప్రతికూల పరిస్థితులను సైతం అనుకూలంగా మార్చుకోవాలి మానసిక శారీరక సమస్యలను ధైర్యంగాఎదుర్కోవాలని ఇతరులు తెలియజేసి సంబంధిత నిపుణులకు ఇతరులకు తెలియజేసి పరిష్కారం చేసుకోవాలన్నారు. అమ్మాయి అయినా అబ్బాయి అయినా ఎవరైనా ఒకటే అన్న భావన మహిళల్లో పెరగాలన్నారు. తాను అన్ని విధాలా రాణించడంలో అవనాపు విక్రం ప్రోత్సాహమే కారణమని పేర్కొన్నారు.మహిళా దేవతా మూర్తుల చిత్రాలలో ఎక్కువ చేతులు ఉండడం అన్ని పనులు చేయగల సామర్థ్యం మహిళలకు ఉందని సూచిస్తుంది అన్నారు. విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు ఇల్తామస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో మహిళా దినోత్సవం



పెబ్బేరు, మార్చ్ 8 (యదార్థవాది) అవనిలోనూ, అంతరిక్షంలోనూ రంగం ఏదైనా అన్ని రంగాల్లో రాణిస్తూ నేటి మహిళలు ముందుకు పోతున్నారని ఎస్టీయూటీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ కొనియాడారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని బుధవారం పెబ్బేరు పట్టణంలోని స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎస్టీయూటీఎస్ మండల నాయకులు ఎండి మైనుద్దీన్, ఈశ్వర్ గౌడ్, నరసింహ్మా, లక్ష్మయ్య, రామచందర్, వేంకటేశ్వరెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మండల విద్యాధికారి సలీం షరీఫ్



అనంతగిరి, మార్చి 8 (యదార్థవాది): మండల పరిధి లోని శాంతి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్య తోనే సామాజిక చైతన్యం వస్తుందన్నారు. మహిళా ఉపాధ్యాయినిలు బాలికల విద్య పట్ల శ్రద్ధ చూపి వారికి మార్గదర్శకంగా నిలవాలన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను సాధించాలన్నారు.ఆర్థిక స్వాలంభన దిశగా మహిళలు ఎదగాలన్నారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినిలు పి.సుజాత, జయ, మంగమ్మ ఆర్ విజయలక్ష్మి, ఏజెన్సీ నిర్వాహకులు నాగమణి జాన్ బిల ను ఘనంగా సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్, మార్చ్ 8 (యదార్థవాది) మహిళలకు అన్ని రంగాల్లో సమానత్వం సాధ్యమైనప్పుడు దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో జాతీయ మహిళ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్‌యాంటీ కరప్షన్ తెలంగాణ సలహదారులు డాక్టర్ ప్రతిభాలక్ష్మి, కానుగంటి రాజు, మీడియా కార్యదర్శి జయరాం, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొన్నె దేవేందర్, పిడమర్తి స్నిగ్ధ, దేవిరెడ్డి స్వప్నారెడ్డి, లీగల్ కార్యదర్శి కొల్లె భవాని, సహయ కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొనిమహిళ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళల హక్కులపై చైతన్యం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ మహిళలకు, యువతీ, యువకులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం థీమ్ 'బుక్స్ అండ్ టెక్నాలజీ ఫర్ జెండర్ మహిళ చైర్మన్ ప్రకటించారు. ఆడపిల్లలు ప్రస్తుతం వేగంగా పెరుగుతున్న టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలన్నారు.అన్నిరంగాల్లో ముందుకు వెళ్లాలంటే సమాజంపై అవగాహనతో పాటు ప్రశ్నించేతత్వాన్ని అలవాటు పరుచుకోవాలని తెలిపారు.

## ఆరోగ్య మహిళ ప్రారంభం



బూర్గంపాడు, మార్చ్ 8 (యదార్థవాది) : రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఉద్దేశించి మహిళా దినోత్సవం నాడు ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బూర్గంపాడు మండల జడ్పిటిసి సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత హాజరై మహిళా ఆరోగ్య కార్యక్రమ%శీ% గురించి మహిళలకు వివరిస్తూ ఈ పథకం మహిళలకు గొప్ప వరమని మహిళల ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ పీ. హెచ్. సి,యూ.పీ.హెచ్. సి.బస్తీ దవాఖానలో మహిళలకు పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ఆ వ్యాధికి సంబంధించి పూర్తి వైద్యం ప్రభుత్వ దవాఖానాలో ఉచితంగా మహిళలకు అందిస్తారని ప్రతి ఒక్క మహిళ ఆరోగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి శ్రీలత మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మోరంపల్లి బంజర పి.హెచ్. సి సెంటర్ వైద్య సిబ్బంది డాక్టర్ స్పందన వారి బృందం పాల్గొని మహిళలకు పరీక్షలు చేసి మెరుగైన వైద్యం అందించారు. ఈ కార్యక్రమం ద్వారా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు మహిళలు ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకాకుళంలో మహిళా దినోత్సవం



శ్రీకాకుళం, మార్చి 8 (యదార్థవాది): అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీకాకుళం జిల్లా వైస్సార్సీపి పార్టీ ప్రధాన కార్యాలయంలో జిల్లా వైస్సార్సీపి మహిళ అధ్యక్షురాలు చింతాడ మంజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో స్వాలంబన సాధించే విధంగా మహిళలకు భద్రత గౌరవం, స్వేచ్ఛ,సాదరికత, మహిళ శక్తి స్వరూపిణిగా, సౌభాగ్యాలు, వారి అభ్యున్నతికి కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ జగన్ మోహన్ రెడ్డి అనేక సంస్కరణలు పథకాలతో ప్రతి మహిళలు బాగు పడాలని ఆయన ఆశయాలు గొప్పవని. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ అందరూ వచ్చే ఎన్నికల్లో మరో సారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు. మహిళ దినోత్సవ సంబరాల్లో ముఖ్య అధితులుగా రాష్ట్ర మాజీ మంత్రి,జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాసు మూడు జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పద్మావతి,,జిల్లా పరిషత్ చైర్మన్ విజయ వ్,పాతపట్నం శాసన సభ్యులు రెడ్డి శాంతి, మాజీ కేంద్ర మంత్రి ఎంపీ,కిల్లి కృపారాణి మాజీ జడ్పీ చైర్మన్ పద్మావతి జిల్లాలో పలు నియోజక వర్గాలు నుండి మహిళ నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చరిత్రను తిరగరాస్తున్న మహిళలు

### మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ



మెదక్, మార్చ్ 8 (యదార్థవాది) జిల్లాలో స్త్రీ ఆదిశక్తి అని, చరిత్రను తిరగ రాసింది తెలంగాణ మహిళలని మెదక్ ఎమ్మెల్యే పద్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుధవారం స్థానిక సాయి బాలాజీ గార్డెన్ లో డిఆర్ డిఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయంసహాయకసంఘాలుక్రమంతప్పకుండా బ్యాంకుల కు రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకుల మన్ననలు చూరగొన్నదని, నేడు బ్యాంకులను నడిపిస్తున్న గౌరవం మనకే దక్కిందని ఆమె అన్నారు. మహిళలు ఒంటింటికి పరిమితం కాకుండా ఉత్పాదక, అను ఉత్పాదక అనే రెండు రంగాలలో ఉత్పాదక రంగంలో రాణిస్తే దేశం పురోగమిస్తుందని అన్నారు. నేటి దైనందిక జీవితంలో ఖర్చులు పెరిగి భార్యాభర్తలు ఇరువురు ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితి వచ్చినదని, మహిళలుఆర్థికస్వావలంబనసాధించాలనిఅన్నారు. ఆడవారికి అవకాశాలుఇస్తేఅంతరిక్షనికైనావెళ్లారని,పురుషులు,సమాజం మహిళల ను ముందుకు నడిపించుటలో ప్రోత్సాహం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ మహిళలు రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేనివిధంగా మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నది,ఇట్టిరుణాలనుసద్వినియోగంచేసుకొని పారిశ్రామికవేత్తలు గా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం బ్యాంకు లింకేజి, రుణాల పంపిణీలోప్రతిభకనబరచిలక్ష్యాలనుఅధికమించిమండల సమాఖ్యలకు, ఏ.పి.ఎం.లకు, స్త్రీ నిధి సహాయ మేనేజర్లను, వి.ఏ.ఓ. లను ఘనంగా సన్మానించి, జ్ఞాపికనుఅందజేశారు.మహిళాదినోత్సవాన్ని పురస్కరించు కొని జిల్లా కలెక్టర్ రాజర్షి శాసనసభ్యురాలు పద్మ దేవేందర్ రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బట్టి జగపతి,టి యెన్ జి ఓస్ అధ్యక్షులు నరేందర్, డిఆర్ డిఓ శ్రీనివాస్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, మునిసిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందున్నట్టుగానే మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అలాగె రాష్ట్రంలో షీ టీంల ద్వారా మహిళా రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపుతో ఆరోగ్య మహిళ' అనేనూతన పథకం కార్యక్రమాన్ని తీసుకురాబో తుందన్నారు. మహిళా సాధికారత ప్రభుత్వ లక్ష్యం, మహిళలు పురుషులతో సమాన అవకాశాలు అందికొచ్చుకొని మహిళలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. ఆడబిడ్డ తల్లి కడుపులో ఎదుగుతున్న దశ నుండి జననం, ఆరోగ్యం, విద్య, వివాహం, సాధికారత లక్ష్యంగా పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆడబిడ్డను కంటికి రెప్పలాగా కాపాడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాప్రా మున్సిపల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్, కార్పొరేటర్లుశ సింగిరెడ్డి శిరీష రెడ్డి, బొంతు శ్రీదేవి, జెరిపోతుల ప్రభుదాస్, పన్నల దేవేందర్ రెడ్డి, శ్రీమతి శాంతి సాయి జన శేఖర్, మాజీ కార్పరేటర్లు కొత్త రామారావు, సబ్ ఇన్స్పెక్టర్ షఫీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, పట్టణ సమైక్య అధ్యక్షురాలు ఊర్మిళ, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, రిసోర్స్ పర్సన్స్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, సాయి జన శేఖర్, బేతాళ బాలరాజు, కుమార స్వామి, ఏనుగు సీతారాం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్లేష్, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



గోకవరం, మార్చి 8 (యదార్థవాది) : ఆర్ పిఐ ఆధ్వర్యంలో ఎల్విన్ పేటలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ అధ్యక్షురాలు దడాల పుష్పరాగం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ కార్యదర్శి పిట్టా వరప్రసాద్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ మహిళ లకు అన్ని హక్కులుకల్పించడం వల్ల మహిళలు అన్ని రంగాలలోనూ తమ ప్రతిభ కనబరచడం అభినందనీయమన్నారు. భారతదేశ వాయుసేన చరిత్రలో తొలిసారిగా ఒక పోరాట విభాగానికి శాలిజా ధామి నాయకత్వం వహించడం మహిళా లోకానికి గర్వకారణం అన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి సమావేశాన్ని ప్రారంభించారు. సమావేశానికి హాజరైన అతిథులతో పాటు హాజరైన ప్రతి మహిళను సన్మానించి, సత్కరించారు. ఈ సమావేశానికి ముందుగా నిర్వహించిన ఆటలు పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాశి శ్రీదేవి, రమణమ్మ, విజయ,దండే విమల, గడ్డం శకుంతల, సలాది సుగంధమ్మ,మద్దిల కాంతమ్మ,కాకి సుభాషిణ్ణి, మల్ల సరోజినీ, ఎంసత్యవతి,దండే శాంత కుమారి, దండి వెంకటలక్ష్మి,చెల్లె సునీత, భూపతి సుమలత, మారెళ్ళ ప్రశాంతి,వాకాడ సత్యవతి,నూకాలమ్మ, వీరమ్మ, లు రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మేజెస్ బాబు, ఆర్. పి.ఐనాయకులు శ్రీనివాస్ ఎం ప్రసాద రావు, శాంసన్ రాజు, అర్జున్ తదితరులు ప్రసంగించారు.

# ప్రజల సమస్యలను పట్టించుకోరా: బర్ల



కోరుకొండ, మార్చి 8 (యదార్థవాది) కోరుకొండ మండలం గాదరాడ నుండి సీతారాంపురం కలవచర్ల రాజనగరం రహదారి దుస్థితిపై ప్రజలు ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు అన్నారు. గాదరాడనుండి రాజానగరం వెళ్లే రహదారి అభివృద్ధి చేస్తున్నాం అని చెప్పి అడ్డగోలుగా తవ్వి వదిలిపెట్టడం వల్ల వందలాది మంది ప్రజలు నిత్యం నరకం చూస్తూ ఉన్నారు. స్కూల్ కి వెళ్లే విద్యార్థులు బస్సు అద్దాలు పగిలి గాయాలు పాలు కావడం ఈమధ్య చూశాం అలాగే గర్భిణీ స్త్రీలు గాని పేషెంట్లు గాని రాజానగరం వెళ్ళాలి అంటే మురారి మీదుగా వెళుతున్న పరిస్థితి మనకి కనిపిస్తూ ఉంది స్కూల్ బస్సులు అయితే మురారి మీదుగా రాజానగరం వెళుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అలాగే ఉద్యోగస్తులు నిత్యం నరకం చూస్తున్నాం ఈ రోడ్లో ప్రయాణం చేయడం వల్ల అని వాపోతున్నారు. ఆటో కార్మికులు ఈ రోడ్లో ప్రయాణం చేయడం వల్ల వచ్చే సంపద కంటే రిపేర్లకు ఎక్కువ ఖర్చు అవుతుందని దానివల్ల కుటుంబం గడవాలి అంటే అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టికొస్తున్నామని కార్మికులు వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితి కల్పించిన వైసీపీ ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా ప్రజల కష్టాలు పట్టనట్టుగా రోడ్డుని వదిలిపెట్టారని దీనిపై తక్షణం స్థానిక శాసనసభ్యులు రోడ్డు నిర్మాణం చేపట్టాలని తెలుగుదేశం పార్టీ బీసీ నేత బర్ల బాబురావు డిమాండ్ చేశారు.

### నరసన్న ఆలయంలో..

# ఐదు కోట్లతో రాజగోపుర నిర్మాణం

### నియోజకవర్గంలో 108 ఆలయాల నిర్మాణానికి కృషి



కోరుకొండ, మార్చి 8 (యదార్థవాది) నవనారసింహ క్షేత్రాల్లో ముఖ్యమైన కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఐదు కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులు చేపడతామని రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు.ఆలయంలో ప్రాకార మండపం అభివృద్ధి, రాజగోపుర నిర్మాణం చేపడతామన్నారు. రాజానగరం మండలం నరేంద్రపురం గ్రామంలో బుధవారం వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే రాజా శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ లక్ష్మీ నరసింహ స్వామి అలయ అభివృద్ధిపనులకు టీటీడీ నుంచినిధులు మంజూరయ్యాయ న్నారు.అలాగే నియోజకవర్గంలో 108 నూతన ఆలయాల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని ఎమ్మెల్యే రాజా తెలిపారు. ఒక్కో ఆలయ నిర్మాణానికి రూ.10 లక్షల వంతున టీటీడీ మంజూరు చేసిందన్నారు. ఇప్పటికే 50 శాతం అలయాలకు శంకుస్థాపనలు పూర్తయ్యి,పనులు చురుకుగా సాగుతున్నాయని తెలిపారు.నిధుల మంజూరుకు సహకరించిన టీటీడీ చైర్మన్ వైవీ. సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం శంకుస్థాపన చేసిన వెంకటేశ్వర స్వామి ఆలయం త్వరగా నిర్మాణం పూర్తయ్యి, భక్తులకు అందుబాటులోకి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు ఎమ్మెల్యే రాజా తెలిపారు. అలాగే వెలుగుబందలో సైతం కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని, త్వరలో ఆ ఆలయం కూడా ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపాన శ్రీనివాస్, ప్రగాడ రామచంద్రరావు,ప్రగాడ రాంబాబు ఉల్లి వెంకటరావు, తంగేళ్ల వెంకటేశ్వరరావు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో నమ్మించి మోసం

### తనకు న్యాయం చేయాలని మీడియా ముందుకు వచ్చిన బాధితురాలు



పలమనేరు, మార్చి 8 (యదార్థవాది) : ప్రేమ పేరుతో నమ్మించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి, కులం పేరుతో తిట్టి కొట్టిన నరేష్ కుటుంబీకులను వెంటనే అరెస్ట్ చేయాలని బాధితురాలు పేర్కొంది. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలో గల జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో బాధితురాలు విమల మాట్లాడుతూ, చిత్తూరు పట్టణం ప్రశాంత నగర్ ఎస్టి సామాజిక వర్గానికి చెందిన విమల అనే యువతిని పలమనేరు రూరల్ మండలం కరిడిమడుగు పంచాయతీకి చెందిన నలగాంపల్లి గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం నాయుడు కుమారుడు నరేష్ సుమారు సంవత్సర క్రితం వాళ్ళ బంధువైన (చిత్తూరు పట్టణం పెళ్ళిళ్ళ బ్రోకర్) దశరథ నాయుడు తన చరవాణి ద్వారా నరేష్ తో పరిచయం ఏర్పరచి ఆ తర్వాత వారి ఇద్దరి మధ్య ప్రేమ వ్యవహారం జరిగే విధంగా ప్రయత్నం చేశాడని ఆరోపించింది.తనను అందరి ముందు పెళ్లి చేసుకోవాలని నరేష్ ను పలుమార్లు అడిగినా అమెరికాలో ఉన్న తన తమ్ముడికి పెళ్లి అయిన తర్వాత ఇద్దరు పెళ్లి చేసుకుందామని నమ్మబలికాడని చెప్పింది. వీరిద్దరి ప్రేమ దగ్గర కావడంతో అమెరికాలో ఉన్నది నరేష్ కాదని ఇతని తమ్ముడు వినోద్ అని తెలుసుకొని కంగారు పడ్డానని అంతకుముందు దశరథ నాయుడు అమెరికాలో ఉన్నది నరేష్ అని అబద్దాలాడాడని తెలిపింది, ఈ మధ్యకాలంలో విమల వివాహం విషయంపై నలగాంపల్లి గ్రామానికి వెళ్లి గ్రామ పెద్దమనిషి ద్వారా నరేష్ కుటుంబ సభ్యులను అడగడానికి ప్రయత్నించగా పెద్దమనిషి సమక్షంలోనే ,నరేష్ తల్లి మీనాక్షి, పిన్ని సుమతి, తమ్ముడు వినోద్ మూకుమ్మడిగా దాడి చేసి కులం పేరుతో తిట్టడం పెళ్ళి విషయం ఎత్తితే చంపేస్తామని బెదిరించడం దుర్మార్గమన్నారు. బాధితురాలు విమలకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ వారికి, రాష్ట్ర డిఐజి కు ఫిర్యాదు చేసిందని వారు పలమనేరు పోలీసులను కలవాలని ఆదేశించినా ఇక్కడ సంబంధిత పోలీస్ అధికారులు పట్టించుకోలేక పోవడం సరికాదన్నారు. పోలీసులు స్పందించి పై తెలిపిన నలుగురిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరింది. లేని పక్షంలో ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున వరకు పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు హేమలత, సుబ్బమ్మ, మానవ హక్కుల నాయకులు, డివి మునిరత్నం, వేలాయుధం, మోహన్ బాబు, పార్థసారథి, రవి గుర్రప్ప, సోము, తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేట, మార్చి 8 (యదార్థవాది) : మండల కేంద్రంలోని ఇంద్ర కీలాద్రిపై అవతరించిన శ్రీ పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామిబ్రహ్మోత్సవాల్లో ప్రధానమైన రథోత్సవాన్ని మండల కేంద్రంలో బుధవారం రాత్రికనులపండువగానిర్వహించారు.శ్రీవారి రథోత్సవం లో స్వామివారు శ్రీదేవి,భూదేవి సమేతంగా గడప గడపకు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.రథాన్ని మేళ తాళాలతో ఊరేగింపు చేశారు.గ్రామస్తులు వాకిళ్లలో ముగ్గులు వేసి మంగళ హారతులతోస్వామివారికిస్వాగతంపలికికొబ్బరికాయలు కొట్టారు. ప్రధాన అర్చకులు శ్రీనందానాచార్యుల రాంబాబు వారి ఆధ్వర్యంలో మహిళలు కోలాటంతో డాన్సులు స్వామివారికి బాణాసంచాను కాల్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీ ర్వచనాలు చేశారు.నృత్యాల హోరుతో మండల కేంద్రం మార్మోగింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్ఐ మంగిలాల్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు.బుధవారం వార్షిక బ్రహ్మోత్సవాల ముగియింపుసందర్భంగా స్నపన తిరుమంజనం, చక్రస్నానంలో పాలు,పండ్లు,పెరుగు,తేనె వివిధ రకాల పండ్ల రసాలు పసుపు చందనంతో కలిపిన నీళ్లతో నారికేల జలాలు పంచామృతాలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం పుష్పయాగం కనుల పండువగా సాగింది.పుష్పయాగంలో రకరకాల పూలతో శాస్త్రోక్తంగా నేత్రపర్వంగా నిర్వహించారు.పుష్పయాగంలో దాతలు తల్లాడ రమేష్ దంపతులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాల్ సాని దామోదర్ రెడ్డి, ఉప సర్పంచ్ కర్ల నాగన్న భక్తులు,,అనుమాండ్ల వెంకట్‌రెడ్డి,గ్రామ పార్టీ, కొండబబత్తిని జగదీశ్వర్, మాజీ యూత్ అధ్యక్షులుబండి రమేష్, జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఎల్లమ్మ తల్లి సంబరాలు



సంతబొమ్మాళి, మార్చి 8 (యదార్థవాది) : తరతరాల నుండి వస్తున్న సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగిస్తూ వస్తున్న యల్లమ్మతల్లి సంబర మహోత్సవంలో ఘనంగా ప్రారంభమైనాయి.శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం గ్రామంలో ప్రతీ అయిదెళ్ళకు ఒకసారి అనపాన షణ్ముఖ రెడ్డి కుటుంబం సభ్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎల్లమ్మతల్లిసంబర మహోత్సవం చేస్తున్నారు. మంగళవారం గ్రామ దేవతలు పూజలతో కార్యక్రమం ప్రారంభం అవుతుంది.బుధవారం ఎల్లమ్మ తల్లి గుడి వద్ద పూజలు జరిపి దేవత పుట్టకు అలంకరణ చేసి సంబరాల్లో కీలక ఘట్టానికి సిద్ధం చేస్తారు. కుమ్మరి ఇంటికి వెళ్లి ఘటాలు తెచ్చి అమ్మతల్లి పూజకు తుది రూపం తెస్తారు.గురువారం సాయంకాలం ఐదు గంటల సమయంలో అగ్నిగుండం తొక్కుతూ భక్తులను మంత్రముగ్ధులను చేస్తారు. ఆటా, పాటలతో ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్..

### నారా మైపాల్ గుండెపోటుతో మృతి



తాండూరు, మార్చి 8 (యదార్థవాది) : తాండూరు మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నారా మైపాల్ రెడ్డి గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. తాండూరు పట్టణ నారా మైపాల్ రెడ్డి గతంలో కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉండేవారు. దీంతో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు వారికి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించారు. అయితే అకస్మాత్తుగా బుధవారం గుండెపోటు రావడంతో చనిపోయారు. దీంతో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు, ఎఐసిసి సభ్యులు యం. రమేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం చంద్ నారా మైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులు శోక సముద్రంలో మునిగారు.

## ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం



తాండూరు, మార్చి 8 (యదార్థవాది) తాండూరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 13వ తేదీన కీర్తిశేషులు కల్వ అనురాధ జ్ఞాపకార్థం వారి జయంతి సందర్భంగా ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఖరీదైన వైద్య పరీక్షలు ఉచితంగానే చేయబడతాయని పేర్కొన్నారు. అవసరమైన వారికి మాత్రలు సైతం అందించబడతాయని డాక్టర్ సంపత్ కుమార్ తెలిపారు. డాక్టర్ సంపత్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త కల్వ సుధాకర్ బుధవారం తాండూరు పట్టణ కేంద్రంలో విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన



గోకవరం, మార్చి 8 (యదార్థవాది) : అంతర్ జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గోకవరం గ్రామములోని మండల ప్రజా పరిషత్ ఎదురుగా గల బాలు వీధిలో బుధవారం గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జడ్పిటిసి సభ్యులు దాసరి శ్రీరంగ రమేష్, సర్పంచ్ కొమరం శ్రావణి, మండల వైస్ ఎంపీపీ మైనర్ బాబు, క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ వర్సాల కుమారి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు నరాల శెట్టి గౌతమి, అశ్రమ, రమేష్ తదితరులు మండల ప్రజా పరిషత్, పంచాయతీ నిధులతో సిమెంటు రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అలాగే డ్రైనేజీని కూడా శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ 498లో 143 ఎకరాల భూమి ఉందని, ఆ భూములపై నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన కొందరు ప్రజా ప్రతినిధుల కన్ను పడిందని గ్రామ సర్పంచ్ పి సాయిలు,ఎంపీటీసి మంద సంజీవ్, సొసైటీ చైర్మన్ ఎమ్.నరేందర్ తెలిపారు.

## రామాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

**రుద్రూర్, మార్చి 8 (యదార్థవాది) :** రుద్రూర్ మండలంలో గల పురాతన రామమందిరం పునఃర్నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి రూ.40 లక్షల మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆలయంలో బుధవారం రోజున అఘోర హెూమం కార్యక్రమాన్ని నిర్వహించి ఆలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ విండో సొసైటీ చైర్మన్ పత్తి రాము దంపతులు, ఎంపీపీ అక్కపల్లి సుజాత నాగేందర్, అడప, వినోద్, అడప ప్రవీణ్, అడప నవీన్, తాటిపాముల హరీష్ దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హెూమాలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ పూజారి రాము శర్మ, రామాలయ కమిటీ అధ్యక్షులు పత్తి నవీన్, రామాలయ కమిటీ సభ్యులు అడప సుమన్, ప్రశాంత్ గౌడ్, గాండ్ల ప్రసాద్, అడప శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళా సిబ్బందిని సత్కరించిన డిసిపి జానకి, ఏసీపీ నరేష్ రెడ్డి



**ఉప్పల్, మార్చి 8 (యదార్థవాది)** ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సిబ్బందిని సత్కరించి వారితో కేక్ కట్ చేయించి మహిళ సిబ్బందికి మల్కాజ్గిరి డిసిపి జానకి, మల్కాజ్గిరి ఏసీపీ పీ.నరేష్ రెడ్డి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ గోవింద్ రెడ్డి, డి ఐ వెంకటేశ్వర్లు, అడ్మిన్ ఎస్సై వెంకట్ రెడ్డి, ఎస్సైలు, మహిళ ఎస్సై ఇస్తారాణి మహిళా ఏఎస్ఐ భాగ్యవతి, మహిళ ఏఎస్ఐ రాజకుమారి మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో.. మహిళా దినోత్సవ వేడుకలు



**ఉప్పల్, మార్చి 8 (యదార్థవాది)** ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హుండై చైర్మన్ కిషోర్ ద్వారక ఆధ్వర్యంలో మహిళ ట్రాఫిక్ సిబ్బందిని సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు పార్థసారథి, మక్బూల్ జానీ, ఏ ఎస్ ఐ భారతమ్మ మహిళా కానిస్టేబుళ్లు సిబ్బంది పాల్గొన్నారు.

## తొలి మహిళా సిఐ మధులతకు సన్మానం



**లాలాగూడ, మార్చ్ 8 (యదార్థవాది)** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగాయి. మానవహక్కుల సంఘం నేత సతీష్ ఆధ్వర్యంలో లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న తొలి మహిళా ఇన్స్పెక్టర్ కే.మధులతను శాలువాతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. పోలీసు విధులలో అత్యుత్తమంగా సేవలు అందిస్తున్న మహిళలను గౌరవించడం ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా సతీష్, శాలిని దంపతులు మధులతను సన్మానించారు. ఈ కార్యక్రమంలోహ్యూమన్‌రైట్స్‌భాగస్వామములందరూ పాల్గొన్నారు.

## మహిళలను గౌరవించాలి: రిజిస్ట్రార్



**రాజేంద్రనగర్, మార్చి 8 (యదార్థవాది) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఘనంగా జరిగాయి. వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.సుధీర్ కుమార్ ఈ వేడుకలలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమాజంలో మహిళలు అన్ని రంగాలలో అసమాన ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. అనేక అంశాలలో మహిళలు అద్భుత విజయాలు సాధిస్తున్నారని వివరించారు. సమాజంలో జీవితంలో మహిళలకి పూర్తి గౌరవ మర్యాదలు ఇవ్వాలని రిజిస్ట్రార్ సూచించారు.ఈ వేడుకలులో వర్సిటీ అధికారులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.




## డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి

**బాలాపూర్, మార్చ్ 8 (యదార్థవాది) :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంలో దేశ సంపద అదానీ వంటి పారిశ్రామిక వేత్తలకు దోచిపెట్టి, ప్రభుత్వానికి, బ్యాంకులకు వీరు ఎగ్గొట్టిన బకాయిలు ను ప్రజలపై ధరల రూపంలో భారం వేస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి మండిపడ్డారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఎల్ఐసీ, ఎస్ బీ ఐ, కార్యాలయముందు మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామిడి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి, ఎస్‌బిఐ వంటి పిఎస్‌యులు మన దేశానికి గర్వకారణమని, కోట్లాది మంది భారతీయులు కష్టపడి సంపాదించిన డబ్బుతో నిర్మించబడ్డాయని, తన ప్రాణ స్నేహితుడికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో మోడీ ప్రభుత్వం అదానీ గ్రూప్‌లో ఎల్ఐసి,ఎస్‌బిఐమరియు ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడి పెట్టేలా చేసిందన్నారు. ఎల్ ఐ సీ సంస్థ అదానీ గ్రూప్‌లో భారీ పెట్టుబడులు పెట్టిందని మరియు గత కొన్ని రోజుల్లో 39 కోట్ల మంది పాలసీ హెూల్డర్లు ఎల్ ఐ సీ పెట్టుబడిదారులు సుమారు ముప్పై మూడు వేల కోట్లు నష్టపోయారని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో పాటు ఇతర భారతీయ బ్యాంకులు అదానీ గ్రూప్‌కు భారీ మొత్తంలో రుణాలు ఇచ్చి మోసపోయాయని, భారతీయ బ్యాంకులకు అదానీ గ్రూప్ సుమారు ఎనభై వేల కోట్లు బకాయి పడిందన్నారు. అదే సామాన్య ప్రజలు బడుగు బలహీన వర్గాలకు చెందిన రైతులకు పదివేల రుణమున్న బ్యాంకులో వారి నడ్డి విడిచి మరి వసూలు చేస్తారని ఆరోపించారు. మోదీ పాలనలో జీ ఎస్ టీ పేరుతో ప్రజలపై భారంమోపుతున్నారని,నిత్యవసర సరుకులు, పెట్రోల్,డీజిల్,గ్యాస్‌ధరలనుపెంచిసామాన్యునినడ్డివిరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మెంబర్ ఎల్మెటి అమరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి చిగురింత నరసింహ రెడ్డి, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి,జిల్లా జనరల్ సెక్రటరీ బంగారు బాబు, రాజ్ కుమార్,మీర్పేట్ కాంగ్రెస్ నాయకులు చల్లా బాల్ రెడ్డి, సిద్ధార్థ శ్రీశైలం, బడంగ్ పేట్ కార్పొరేటర్లు మనోహర్, బాలు నాయక్, జైహింద్, దర్శన్ తుక్కుగూడ మున్సిపల్‌అధ్యక్షులుజంపన్న యాదవ్, జల్ పల్లి ఉపాధ్యక్షులు భారీ, సామాభాస్కర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కీసర యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పందుల వెంకటేష్ గౌడ్, యువజన నాయకులు ఎడుదొడ్ల సురేందర్ రెడ్డి, గుల్షన్ ఇమ్రాన్, చిన్న, మాజీ రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఐతరాజు భాస్కర్, శేఖర్ రెడ్డి, గెల్ల సుభాష్ రెడ్డి, మాజీ యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్, పాండురంగారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

### నిజామాబాద్ నగరంలో..

# ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

- మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి
- YSR తెలంగాణ పార్టీ నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్



**నిజామాబాద్, మార్చి 8 (యదార్థవాది) :** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ బుస్సాపూర్ శంకర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పులా మాల వేసి నివాళులర్పించారు.అనంతరం నగరంలోని చైతన్య హై స్కూల్లో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బుస్సాపూర్ శంకర్ మాట్లాడుతూ ఇప్పటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలను చిన్న చూపుగా చూస్తున్నాయి అన్నారు.రాజకీయాల్లో అయిన మహిళలు చేసే ఉద్యోగ విషయంలో అయిన మహిళలు అంటే కొన్ని ప్రాంతాల్లో బానిసల చూస్తున్నారన్నారు.మహిళకు సరైన రక్షణ లేక రోజు ఎదో ఒక చోట మహిళలపై దాడులు హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నాయి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మహిళల రక్షణ కోసం కఠినమైన చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ప్రతి శాఖలో మగవారితో సమానంగా ఉద్యోగాలు ఇవ్వాలని, అన్ని హక్కులు కల్పించాలని, రాజకీయాల్లో మహిళలకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు.ఒంటరిగా జీవనం సాగిస్తున్న మహిళలను అన్ని విధాలుగా ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ టీ విభాగం అధ్యక్షులు మోహన్ నాయక్, నగర అధ్యక్షులు కస్తూరి ప్రవీణ్, నగర ప్రధాన కార్యదర్శి ఆనంద్, సాయిలు మహిళ విభాగం నగర అధ్యక్షురాలు బుడిగే హరిని, నగర యువజన విభాగం అధ్యక్షులు సంతోష్, మహిళ నేతలు శశిరేఖ సీనియర్ నాయకులు సలీమ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివి



**మేడ్చల్, మార్చి 8 (యదార్థవాది)** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రవల్లి శ్రీనివాస్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల నాయకులు ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ ఎర్రవల్లి శ్రీనివాస్ రెడ్డి రాజకీయ జీవితంలో తన వ్యక్తిగత సహాయంతో నిరుపేదలకు తన స్వంత ఖర్చులతో వందకుపైగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు కట్టించిన ఏకైక నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అని అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకే జీవితం అంకితం చేసిన మహా నాయకుడు శ్రీనివాస్ రెడ్డి అని తెలిపారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రలలో వ్యక్తిగతంగా రాజకీయంగా ఎన్నో సేవలు చేస్తూ సొంత అభిమానంతో కాంగ్రెస్ పార్టీ రాజకీయ చరిత్రలో నిలిచిపోయిన ఏకైక నాయకుడు ఎర్రవల్లి శ్రీనివాస్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డబిల్ పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎర్రవల్లి విశ్వం రెడ్డి, ఎర్రవల్లి విఘ్నేశ్వర రెడ్డి, డబిల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ సంజీవ రావు, షేక్ సాలం, కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు వీర్లపల్లి శ్రీరాం రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు అక్రం పాష, భవానీవెంకటేష్ యాదవ్, దుద్దు కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సల్ల వెంకటేష్ యాదవ్ లతో పాటు మేడ్చల్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నారాయణపేటలో మహిళా దినోత్సవం సంబరాలు



**నారాయణపేట, మార్చ్ 8 (యదార్థవాది) :** అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్‌ని మంతన్ గోడ్ గ్రామంలో సన్మానించిన జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ సంఘం సభ్యులు జి సి డి ఓ పద్మ నలిని. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా పరిషత్ మినిస్ట్రీయల్ సంఘం అధ్యక్షులు రామచంద్ర రావు కార్యదర్శి రమేష్, అధ్యక్షులు నరసింహారెడ్డి, మక్తల్ ఎంపీడీవో శ్రీధర్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అనేక గొప్ప పథకాలు ప్రవేశపెట్టేంది. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకంతో దాదాపు11లక్షల కుటుంబాలకు లబ్ధి జరిగింది. కంటి వెలుగు పథకం ద్వారా మహిళలకు కంటి సమస్యలు చాలా వరకు తీరుతున్నాయి.దేశంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ఈ పథకం అమలు చేస్తున్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం అమలు దేశంలో ప్రత్యేక పథకం. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం నుంచి ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రవేశపెట్టింది, రాష్ట్ర ప్రభుత్వ కానుకగా 750 కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాల సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది.దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4,31,025 సంఘాలకు వాటిలో 46,10,504 మహిళా సభ్యులకు లబ్ధి చేకూరుతుంది. కేటీఆర్ నేతృత్వంలో మహిళాదినోత్సవవారోత్సవాలుపేరుతోఏడురోజులు రాష్ట్రంలో ని అన్ని మున్సిపాలిటీల్లోవివిధకార్యక్రమాలునిర్వహించడం జరుగుతుందని,మహిళలకోసం ఎన్నోపథకాలుముఖ్యమంత్రికేసీఆర్ తెచ్చారన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా మహిళలు నీటి కోసం బయటకు వెళ్లే అవసరం లేకుండా పోయిందన్నారు. మహిళా భద్రత కోసం సీఎం ఎంతో ప్రాధాన్యతఇస్తున్నట్లు,రాష్ట్రంలోమహిళల కుషీ టీమ్స్‌తోభరోసా కలిగిందన్నారు. పోలీసు శాఖలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు, విద్యార్థినిల కోసం ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేసి సీఎంఎంతో మంది మహిళలకు అవకాశాలు కల్పించారన్నారు. ప్రతి రంగంలో మహిళలను సీఎం ప్రోత్సహిస్తున్నారని, ఇందుకుగాను మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి నారాయణపేట మహిళల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

**రాజేంద్రనగర్, మార్చి 8 (యదార్థవాది) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్కిల్ పరిధి మైలార్ దేవపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో అలాగే రాజేంద్రనగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి మహిళా మణులతో మహిళా దినోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళా మణులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ అమ్మగా ఆలిగా సోదరిగా స్నేహితురాలిగా ఇలా ఎన్నో భాధ్యతలు నిర్వహిస్తూ అన్ని రంగాల్లో రాణిస్తూ తమవంతు పాత్రను పోషించడం గర్వంగా ఉందన్నారు. శంషాబాద్ మండలం రాజేంద్రనగర్ మండల మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో హెూలీ పండుగ



**అర్మూర్, మార్చి 8 (యదార్థవాది) :** పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో హెూలి పండుగ సందర్భంగా కృత్రిమ రంగులు చల్లుకొని ఒకరినొకరు చిన్న పెద్ద తేడా లేకుండా అందరు కలిసికట్టుగా ఆడుతూ పురస్కరించుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ ఏవైతే కెమికల్ స్ తో కలిపిన రంగులు కాకుండా, నార్మల్ పౌడర్ తో చేసిన రంగుల కలర్ తో ఆడితే ఎవరికి ఎలాంటి హానికరం జరగకుండా ఉంటుందని వారు మాట్లాడారు, ఈ కార్యక్రమంలో రిపోర్టర్ అల్లాడి వంశీకృష్ణ, కన్యక పరమేశ్వరి సంఘ అధ్యక్షుడు తమ్మి శ్రీనివాస్, యువజన అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్, తమ్మి సంపత్, బంధం రాజు,తమ్మీ సాగర్, నోముల సందీప్, తమ్మి వినయ్, మిగతా సంఘ,యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులను సందర్శించిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు



**ఎడపల్లి, మార్చి 8 (యదార్థవాది) :** ఎడపల్లి మండలంలోని నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన నిరుపేదలైన 300 మంది కుటుంబాలతో గుడిసెలో నివసిస్తున్నారు.ఈరోజు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు గుడిసెలను సందర్శించారు. గుడిసె కాలనీలతో సమావేశం అనంతరం అయన మాట్లాడుతూ గుడిసె వాసులందరూ గట్టిగా ఉండాలని, ఎవరు చెప్పినా బుగులు పడొద్దు. పోలీసులు కానీ, అధికారులు గానీ వచ్చిన కూడా ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని ఏ.రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఎడపల్లి మండల కార్యదర్శి జంగం గంగాధర్, నెహ్రూ నగర్ గుడిసె వాసులు 300 మంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**గార్ల, మార్చి 8 (యదార్థవాది) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలని గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సలాల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గార్ల మండల కేంద్రంలోని స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీరా బన్సిలాల్ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ పారిశుద్ధ్య కార్మికులను ఏఎన్ఎం లను శాలువాలతో సత్కరించి సన్మానించి సమాజానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ స్వీట్లను పంపిణీ చేశారు అనంతరం ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. మారుతున్న కాలానికి అనుకూలంగా మహిళలు చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మహిళలు సమానత్వం కోసం మగవారితో పోటిపడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న స్వయం ఉపాధి పథకాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ కిషోర్ కుమార్ రిటైర్డ్ టీచర్ ఎడ్ల అప్పయ్య గ్రామ పంచాయతీ సిబ్బంది భారత్ గ్యాస్ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**లాలాగూడ, మార్చి 8 (యదార్థవాది) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.బుధవారం లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటివిధులునిర్వహిస్తున్నటువంటి ఇన్స్పెక్టర్ కె.మధు లతని ఘనంగా సన్మానించిన ఎం.రాజేశ్వరి. అంతర్జాతీయమైన దినోత్సవం సందర్భంగాఒక మహిళను మరో మహిళ గౌరవించడంలో ఉన్న ఆనందం మరి ఎందులోనూ ఉండదు. అదే మా మహిళ శక్తి మహిళ దినోత్సవం సందర్భంగా ఆ ఎక్కడైతేఒకమహిళఒక మహిళను గౌరవించుకుంటుందో అక్కడేమహిళా శక్తి కనిపిస్తుందని పేర్కొన్నారు. మహిళల మనోభావాలు వేరైనా భావాలు ఒక్కటే బాధలో ఉంటే చలించే మనసు మాదిఎవరిచేతనైనాఅమ్మ అక్కచెల్లిఅనే పిలిపించుకునే బంధాలతో కలిసిపోయే మనసున్న మహిళలు. మాపై ఎన్నో విమర్శలు మా ఆడబిడ్డలపై ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నా మా ఆత్మ అభిమానం పైదెబ్బతీస్తున్నానారు.ఎన్ని మహిళా దినోత్సవాలు జరుపుకున్న అమ్మాయిలకు, ఆడబిడ్డలకు రక్షణ కరువైంది. తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం ఉద్యోగ సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు హేమ, మాధవి పావని. సరోజ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

